

విత్తు..చిత్తుబోత్తు



- మూడేళ్లుగా జీవోటీలో ఫెయిల్ అయిన విత్తనాలివ్వని ఆర్గనైజర్లు
- వాటిని క్రష్ చేయాలన్న వ్యవసాయ శాఖ నిబంధనలు బేఖాతరు
- రైతులకు తిరిగి ఇవ్వకుండా సీడ్‌గా విక్రయిస్తుండటంతో పంట నష్టం
- ఊరు, పేరు లేని కంపెనీల పేరుతో బహిరంగ మార్కెట్‌లో అమ్మకాలు
- జీవోటీ పాస్ అయినా ఫెయిల్ అయినట్లు మళ్లీ ఆర్గనైజర్ల మోసాలు
- నకిలీ మూలాలను నియంత్రించకుండా ఏటా టాస్క్‌ఫోర్స్ హడావుడి

పత్తి విత్తనాల ఉత్పత్తికి జోగుళాంబ గద్వాల జిల్లా పేరెన్నికగన్నది.. ఇక్కడ వేలాది ఎకరాల్లో పత్తి విత్తన సాగు జరుగుతుంది... విత్తన కంపెనీలు విత్తనాల సేకరణ చేస్తుంటాయి. దీంతో పెద్ద మొత్తంలో సాగుతున్న విత్తన వ్యవసాయంలోకి ఆర్గనైజర్ల వ్యవస్థ వచ్చింది. వీరు పెట్టుబడుల సాయం పేర రైతులను తమ గుప్పిట్లోకి తెచ్చుకొని వివిధ రూపాల్లో నిలువు దోపిడీ చేస్తున్నారు. అందులో ప్రధానమైనది విత్తనాలు ఫెయిల్ అయ్యాయని రైతు పంటనే నొక్కేస్తున్నారు. విత్తనాలకు పరీక్షలు నిర్వహించారా అనేది నిర్ధారణ కాదు. ఫెయిల్ అయిన విత్తనాలను తిరిగి ఇవ్వడంగాని, ధ్వంసం చేయడంగానీ చేస్తున్నారా అనేది వీరికి సంబంధం లేకుండానే జరిగిపోతుంది. ఆర్గనైజర్ల నోటిమాటే వేదంగా దోపిడీ సాగుతుంది. అదంతా మోసమని ఇటీవల ఓ రైతు సమాచార హక్కు చట్టం కింద తెలుసుకోవడంతో ఆర్గనైజర్ల ఆగడాలు మరోసారి బయటపడ్డాయి.

మహబూబ్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): సీడ్ ఆర్గనైజర్ల ఆగడాలకు ఇంకా అడ్డు కట్ట పడటం లేదు. వారి మోసాలను నియంత్రించే విభాగం లేకపోవడంతో ఏటా ఓ కొత్తరకం దందాకు తెరలేపుతున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో దాదాపు 40 వేల ఎకరాల్లో ప్రతీ ఏటా రైతులు కాటన్ సీడ్ సాగు చేస్తున్న విషయం తెలిసిందే. ఇక్కడ ఉత్పత్తి అయ్యే విత్తనాలను ప్రముఖ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో వాణిజ్య పత్తి సాగు కోసం విక్రయిస్తుంటాయి. అయితే ఈ సీడ్ పత్తి సాగు చేసే రైతులను అటు కంపెనీలు, ఇటు మధ్యవర్తులుగా వ్యవహరించే ఆర్గనైజర్లు మోసం చేస్తున్నారు. ఇన్నాళ్లు ధర తక్కువ నిర్ణయించడం అప్పుల ఊబిలో ఉంచి వారి భూములను ఆర్గనైజర్లు పట్టా చేయించుకోవడం, జీఓటీలో ఫెయిల్ కాని విత్తనాలను ఫెయిల్ అయినట్లు చూపించి రైతులను మోసం చేసిన వారు ఇప్పుడు ఆ ఫెయిల్ అయిన విత్తనాలను దోచేస్తున్నారు. మూడేళ్లుగా ఈ విత్తనాలను రైతులకు తిరిగి అప్పగించక పోగా వ్యవసాయ శాఖ నిబంధనల ప్రకారం క్రషింగ్ కూడా చేయడం లేదు. పంట సాగు ప్రారంభం నుంచి దూది విక్రయించే వరకు ప్రతీ దశలోనూ రైతులను ఆర్గనైజర్లు ఏమారుస్తున్నారు. నాలుగేళ్ల క్రితం కంపెనీ, ఆర్గనైజర్, రైతు మధ్య త్రైపాక్షిక ఒప్పందాలు చేసుకోవాలని అధికార యంత్రాంగం నిర్ణయించినప్పటికీ ఈ హామీ అమలు కాకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా పరిస్థితి తయారైంది. లాభసాటిగా లేని పంటను వదులు కుందామంటే అప్పులు తీర్చి వేరే పంటలు వేసుకోవాలని ఆర్గనైజర్లు హుకూం జారీ చేస్తుండటంతో రైతులు నిస్సహాయులుగా మారుతున్నారు.



- క్రషింగ్ లేదు... అప్పగించడం లేదు

ప్రతీ ఏటా కొన్ని వేలాది ఎకరాల్లో సాగు చేసిన వాణిజ్య పత్తితో..

- మిగతా 6వ పేజీలో...

బుఖవ్వ పెడుతలేరు

కలెక్టరేట్ ఎదుట వృద్ధుడి నిరసన

గద్వాలన్యూటౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): తనకు బువ్వ పెట్టకుండా ఇబ్బంది పెడుతున్నారని ఓ వృద్ధుడు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. బాధితుడు రాఘవరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం క్యాతూరు గ్రామానికి చెందిన తనను 10 సంవత్సరాల నుంచి పెద్దకుమారుడు, అతని భార్య ఇంట్లోకి రానివ్వడం లేదని, ఆకలిగా ఉన్నా బువ్వ కూడా పెట్టడంలేదన్నారు. ఈ విషయంపై పలుమార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టినా తనను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ కలెక్టర్ అయినా తనకు అన్నం పెట్టేలా చూడాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు.



కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న రాఘవరెడ్డి

బండెనుక బండి కట్టి

- కురుమూర్తి క్షేత్రానికి తరలివస్తున్న భక్తులు
- జనంతో కళకళలాడుతున్న జాతర మైదానం



కురుమూర్తి జాతరకు బండ్లపై వస్తున్న భక్తులు

7

సర్పాలకు స్నేహితుడు

- ప్రకృతి ప్రేమికుడు చీర్ల కృష్ణ సాగర్
- పాములు, పక్షుల సంరక్షణకు ఎల్లప్పుడూ సిద్ధం
- పర్యావరణ పరిరక్షణ కోసం పాదయాత్ర



తిరుమలాయ గుట్ట వద్ద ఆరడుగుల నాగుపామును వదిలిపెడుతున్న కృష్ణసాగర్

7

మూడు రోజుల వేడుకకు ముస్తాబు

- నవంబరు 27 నుంచి 29 వరకు ఆర్ఐడీ స్వర్ణోత్సవాలు
- దేశ విదేశాల నుంచి హాజరు కానున్న పూర్వ విద్యార్థులు
- ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్



ఉత్సవాలకు ముస్తాబైన ఆర్ఐడీ బాలుర జూనియర్ కళాశాల

కొల్లాపూర్, నవంబరు 25: నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించే ఆర్ఐడీ(రాణి ఇందిరా దేవి) స్వర్ణోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్ఐడీ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ప్రారంభం నాటి నుంచి నేటి వరకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను మరోసారి ఏకం చేసేలా ఈ స్వర్ణోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పారిశ్రామికవేత్త జూపల్లి రామేశ్వరరావు, సినీ హీరో విజయ్ దేవరకొండ, వాగ్గేయకారులు దేశపతి శ్రీనివాస్, గోరటి వెంకన్న, అందెశ్రీ, జయరాజు, మ్యూజిక్ డైరెక్టర్ తమన్, ఇండియన్ ఐపీఎల్ టీం సభ్యులు హాజరు కానున్నారని ఆర్ఐడీ స్వర్ణోత్సవాల నిర్వాహకులు కటికనేని సాయి ప్రసాద్ వెల్లడించారు.


స్వర్ణోత్సవాల వివరాలు

మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలు. ఈ నెల 27 నుంచి 29 వరకు జరుగనున్నాయి. మొదటి రోజు 27వ తేదీన ముఖ్య అతిథులతో కొల్లాపూర్ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. అనంతరం స్వర్ణోత్సవాల సీడీ విడుదల, ముఖ్య అతిథుల ప్రసంగం ఉంటుంది. మధ్యాహ్నం ఆర్ఐడీ అవార్డు బ్యాచ్‌ల వారీగా పరిచయ కార్యక్రమం, వాగ్గేయకారులతో ప్రత్యేక కార్యక్రమం కొనసాగుతుంది. రాత్రి హరికృష్ణ టీం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 28వ తేదీ ఉదయం సినిమా హీరో విజయ్ దేవరకొండ ఆర్ఐడీ పూర్వ విద్యార్థులతో పట్టణంలో ప్రభాతభేరీ నిర్వహించనున్నారు. అనంతరం పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం. పట్టణంలో పునర్నిర్మాణం చేసిన ఆర్ఐడీ ఉన్నత పాఠశాల ప్రారంభం, గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ పైలాన్ ఆవిష్కరణ ఉంటాయి. 29వ తేదీ చివరి రోజు ఆర్ఐడీ స్వర్ణోత్సవాల్లో భాగంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు హాజరు కానున్నారు. ఉదయం మార్నింగ్ వెల్‌నెస్ రన్, పూర్వ విద్యార్థుల పరిచయ వేదిక, సాంస్కృతిక కార్య క్రమాలు కొనసాగుతాయి. స్వర్ణోత్సవాలను విజయవంతం చేసేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పట్టణంలోని సురభిరాజా బంగ్లాలో సినిమా సెట్టింగ్‌లతో కూడిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. కేవలం ఆర్ఐడీ ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులు మాత్రమే పాల్గొనేలా నిర్వాహకులు చర్యలు చేపట్టారు.

ర్యాలంపాడు రిజర్వాయర్‌కు

మరమ్మతులేవీ?

- నాలుగేళ్లుగా రబీకి క్రాప్ హాలిడే ప్రకటన
- మంత్రులు సమీక్షించినా చేపట్టని పనులు
- నేటికీ నిర్ణయం కానీ ప్రతిపాదనలు
- మూడింటిలో ఏదీ ఫైనల్ చేయని నిపుణులు
- రెండు టీఎంసీలకే పరిమితమైన ర్యాలంపాడు రిజర్వాయర్



ర్యాలంపాడు రిజర్వాయర్ రివిట్‌మెంట్

6

వరి కొయ్యలకు మంట..

దిగుబడికి తంట

- గడ్డిని కాల్చుతున్న రైతులు

6

ప్రజావాణికి 43 ఫిర్యాదులు

- కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణికి 43 ఫిర్యాదులు వచ్చినట్లు నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు అదనపు కలెక్టర్ దేవ సహాయం, కలెక్టర్ బదావత్ సంతోష్‌కు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

క్షేత్రస్థాయిలో విచారించాలి

- ప్రజావాణిలో కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల న్యూటౌన్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యం ఇస్తూ క్షేత్రస్థాయిలో విచారించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 45 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో విచారించి త్వరగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు ఉన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ బీఎం సంతోష్

విద్యుదాఘాతంతో

లేడీస్ కార్నర్ గోదాం దగ్ధం

- రూ, 30 లక్షల ఆస్తి నష్టం



విద్యుదాఘాతంతో లేడీస్ కార్నర్ గోదాంలో ఎగసి పడుతున్న మంటలు

గద్వాల క్రైం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): లేడీస్ కార్నర్ దుకాణాలకు వస్తువులను సరఫరా చేసే గోదాము సోమవారం సాయంత్రం విద్యుదాఘాతంతో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ. 30 లక్షల ఆస్తినష్టం జరిగింది. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాతకూరగాయల మార్కెట్ సమీపంలోని మణప్పురం ఫైనాన్స్ పైన ఉన్న జేఎంటీ లేడీస్ కార్నర్ గోదాము విద్యుదాఘాతంతో దగ్ధమైంది. ఫైర్ సిబ్బంది సకాలంలో రావడంతో ప్రక్కనే ఉన్న దుకాణాలకు, ఇళ్లకు ముప్పు తప్పింది. మణప్పురం ఫైనాన్స్‌లో ఉన్న ఫైల్స్ తగలబడకుండా సిబ్బంది జాగ్రత్త పడి వాటిని వేరే చోటికి తరలించారు. అలంపూర్ ఫైర్ ఇంజన్‌ను కూడా అక్కడికి రావడంతో ఎగసిపడుతున్న మంటలను ఫైర్ సిబ్బంది సకాలంలో ఆర్పగలిగారు. పరిస్థితి విషమించకుండా పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్ జాగ్రత్తలు తీసుకున్నారు. ఘటనా స్థలంలో ఇన్‌చార్జి ఫైర్‌స్టేషన్ అధికారి వెంకటయ్య, డీఎఫ్‌వో అశోక్‌రెడ్డి, ఏఎల్ఎఫ్ లక్ష్మణ్ నాయుడు, డ్రైవర్ కృష్ణయ్య, ఫైర్‌మెన్స్ చంద్రశేఖర్, నాని ఉన్నారు.

రియల్ ఢమాల్

- కనిష్ఠ స్థాయికి పడిపోయిన భూముల కొనుగోలు
- ఎల్ఆర్ఎస్‌పై ఆసక్తి చూపని జనాలు
- తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ ఆదాయం

నాగర్‌కర్నూల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయింది. ప్లాట్ల కొనుగోళ్లు, విక్రయాలు లేక రియల్ ఎస్టేట్ వ్యాపారులు నెత్తినోరుబాదుకుంటున్నారు. రియల్ రంగంపై పెట్టిన పెట్టుబడి తిరిగి రాకపోవడంతో అప్పులపాలై లబోదిబోమంటున్నారు. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించకపోవడంతో రియల్ వ్యాపారులకు ఫైనాన్స్ కంపెనీలు పది వేల రూపాయలు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది.

కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత నాగర్‌కర్నూల్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఉవ్వెత్తున ఎగిసింది. కొల్లాపూర్ చౌరస్తాలో కొత్త కలెక్టరేట్, ఎస్పీ భవనాలు ఏర్పాటు కాగా సోమశిల సిద్దేశ్వరం వంతెనకు సంబంధించి హైవే లైన్ నిర్మాణంతో కల్వకుర్తి నుంచి మొదలుకొని తాడూరు, గగ్గలపల్లి, దేశిటిక్యాల, వనపట్ల, పెద్ద కొత్తపల్లి నుంచి కొల్లాపూర్ వరకు భూముల ధరలు ఆకాశాన్నంటాయి. ఎకరాకు 15 నుంచి 20లక్షలు పలికే భూములను కూడా కోటిన్నర నుంచి రెండు కోట్ల వరకు వెచ్చించి కొనుగోలు చేసి వ్యాపార సముదాయాలు, ఇళ్ల స్థలాలు రూపొందించారు. రియల్ భూముల్లో తెలంగాణ ప్రాంతం వారే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారు కూడా ఈ ప్రాంతంలో భారీ ఎత్తున పెట్టు బడులు పెట్టారు. ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు కూడా కొత్త హైవే వెంట భారీ ఎత్తున భూములను కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం వైపు దృష్టి పెట్టారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. భూములను కొనడానికి మధ్య తరగతి ఉన్నత వర్గాలు ఆసక్తి చూపకపోవడంతో రియల్ వ్యాపారం దాదాపు స్తంభించిపోయింది. ఇందుకు ఎల్ఆర్ఎస్‌పై స్పష్టత లేకపోవడం కూడా ఒక కారణమైంది. కొన్ని మునిసిపాలిటీల్లో రిజిస్ట్రేషన్ అధికారులు కచ్చ లేఅవుట్లకు కూడా రిజిస్ట్రేషన్ చేయడం ఇళ్ల నిర్మాణానికి మునిసిపల్ అనుమతులు రాకపోవడంతో బాధితులు ఆవేదన చెందుతున్నారు.

ప్రభుత్వానికి తగ్గిన ఆదాయం

రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కావడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం కూడా తగ్గింది. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 2022ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు సుమారు రూ.14 కోట్ల ఆదాయం రాగా ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024వరకు రూ.13 కోట్లకు పడిపోయింది. కొల్లాపూర్ నియోజకవర్గంలో 2023 ఆర్థిక సంవత్సరంలో సుమారు కోటి 6లక్షల రాగా 2024లో ఇప్పటి వరకు కోటి 88లక్షల ఆదాయం వచ్చింది.



ఫిర్యాదులను

ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

వనపర్తిరాజీవ్‌చౌరస్తా, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తు ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం మొత్తం 42 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ఎన్‌సీడీ కేంద్రాల ద్వారా

మెరుగైన వైద్యం

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు

వనపర్తి వైద్యవిభాగం, నవంబరు 25: డిసెంబరు మాసం నుంచి ప్రతీ జిల్లా ఆసుపత్రిలో ఎన్‌సీడీ కేంద్రాలు ఏర్పాటు చేసి వైద్య సేవలను విస్తరింపజేస్తామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు అన్నారు. ఎన్‌సీడీ క్లినిక్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సోమవారం జిల్లా జనరల్ ఆస్పత్రిని ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కుటుంబ సంక్షేమ, ఆరోగ్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతీ జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఒక ప్రత్యేక ఎన్‌సీడీ క్లినిక్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్‌సీడీ కేంద్రంలో అన్ని రకాల పరికరాలు, వైద్య సిబ్బందిని నియమించి, మందులను అందు బాటులో ఉంచి మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ రెడ్డి కుమారి పాల్గొన్నారు.


విత్తనాలను పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

విత్తు... చిత్తు బొత్తు

(మొదటిపేజీ తరువాయి)

రైతులు నష్టపోతున్నారు. ఊరు, పేరులేని కంపెనీలు తక్కువ ధరకు విత్తనాలు విక్రయిస్తుండటంతో పంట పెరుగకపోవడం, పెరిగినా పూత, కాయ రాకపోవడం వంటివి జరుగుతూనే ఉన్నాయి. వీటన్నింటికీ నకిలీ విత్తనాలే కారణం. ఈ ఏడాది నాగర్‌కర్నూల్ జిల్లాలోని పలు మండలాల్లో సాగుచేసిన తడాఖా కంపెనీ పేరుతో విక్రయించిన విత్తనాలతో సాగుచేసిన పంట పూర్తిగా దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. సీడ్ పత్తి సాగు చేసే రైతులు పంట వచ్చిన తర్వాత ఆర్గనైజర్లకు అప్పగిస్తారు. వాటిని జిన్నింగ్ చేసిన తర్వాత మూడు ప్యాకెట్లు శ్యాంపిల్స్ తీసుకొని ఒకటి కంపెనీ బీటీటీ కోసం, మరొకటి ఆర్గనైజర్ వద్ద, ఇంకొకటి రైతుకు ఇస్తారు. జీఓటీ (గ్రో అవుట్ టెస్ట్)లో పాస్ అయితే ఆ రైతుకు సంబంధించిన మొత్తం విత్తనాలను తీసుకొని రైతుకు ధర చెల్లిస్తారు. ఒకవేళ జీఓటీలో ఫెయిల్ అయితే ఆ విత్తనాలను ఆర్గనైజర్లు తిరిగి రైతులకు అప్పగించాలి. గతంలో అలాగే కంపెనీలు నడుచుకొనేవి. కానీ, ఆ ఫెయిల్ అయిన విత్తనాలను రైతులకు ఇస్తే గ్రామాల్లో విడిగా అమ్ముకోవడంతో పంట నష్టం వచ్చేది. దీంతో వ్యవసాయ శాఖ సదరు ఫెయిల్ అయిన విత్తనాలను క్రషింగ్ చేయాలని నిబంధన విధించింది.

కానీ, నేటి వరకు ఆ విత్తనాలను ఆటు రైతులకు అప్పగించడమో లేక క్రషింగ్ చేయడమో లేదా ప్రభుత్వ గోదాము ల్లో నిల్వ చేయడంమో లేదు. దీంతో ఆ విత్తనాలను ఏం చేస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

- బహిరంగ మార్కెట్లో విక్రయం...

జీవోటీ పరీక్షలో ఫెయిల్ విత్తనాలను ఆర్గనైజర్లు అప్పగించకుండా క్రషింగ్ చేయకుండా వాటిని బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ప్రతీ ఏటా నకిలీ విత్తనాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో భారీగా నకిలీ విత్తనాలను పట్టుకుంటున్నా పరిస్థితి మారడం లేదు. కేవలం విత్తనాల దుకాణాలను తనిఖీ చేస్తున్నారే తప్పా మూలాల నుంచి అరికట్టడంలేదు. ఆర్గనైజర్లు మాత్రం వివిధ రాష్ట్రాల్లో ఫెయిల్ అయిన విత్తనాలను వాణిజ్య పత్తిసాగు నుంచి అరికట్టడం లేదు. ఆర్గనైజర్లు మాత్రం వివిధ రాష్ట్రాల్లో ఫెయిల్ అయిన విత్తనాలను వాణిజ్య పత్తిసాగు కోసం రైతులకు విక్రయిస్తున్నారు. ఇదిలా ఉంటూ గతంలో జీవోటీలో రైతులు విత్తనాలు పాస్ అయినా ఫెయిల్ అయ్యాయని చెబుతూ మోసం చేస్తున్నారని 'ఆంధ్రజ్యోతి' ఆధారాలతో సహా కథనాలు ప్రచురించింది. దీంతో ఆ రైతులకు తిరిగి డబ్బులు చెల్లించడంతో పాటు రెండేళ్లుగా మోసాలకు దిగడంలేదు. అయితే ఈ సంవత్సరం మళ్లీ పాస్ అయిన విత్తనాలను ఫెయిల్ అని చెబుతూ రైతులకు మొండిచేయి చూపుతున్నారు. మల్దకల్‌కు చెందిన బెల్లం నర్సిం హ అనే ఆర్గనైజర్‌తో విత్తనాలను తీసుకొని సాగు చేసిన నిథిన్‌కు విత్తనాలు ఫెయిల్ అయ్యాయని చెప్పాడు. అనుమానం వచ్చిన రైతు వ్యవసాయ అధికారులకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేస్తే ఫెయిల్ లిస్టులో తనపేరు లేదని సమాచారం వచ్చింది. ఇలా ఎంతోమంది రైతులను ఆర్గనైజర్లు మోసం చేస్తు న్నారు.

ప్రమాదవశాత్తు బిల్డింగ్ మీద నుంచి కింద పడి కార్మికుడి మృతి

దామరగిద్ద, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు బిల్డింగ్ మీద నుంచి కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో పరిధిలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కానుకుర్తి గ్రామానికి చెందిన మ్యాతరి నర్సింహులు (34) సోమవారం హైదరాబాద్‌లో భవన నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మూడవ అంతస్తు నుంచి కింద పడి అక్కడికక్కడే మరణించాడు. మూడు సంవత్సరాల నుంచి భార్యాపిల్లలతో హైదరాబాద్‌కు వలస వెళ్లాడు. భార్య సంతోషమ్మ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో నర్సింహులు మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

ఏ-గ్రేడ్ తీసుకురావడమే లక్ష్యం


ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలకు ఎంతో మంచి పేరుంది.. ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని మహబూబ్‌నగర్ ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి అన్నారు. ఇక్కడ చదివిన పూర్వపు విద్యార్థులు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలుగా, సాఫ్ట్‌వేర్, రాష్ట్ర స్థాయిలో ఉన్నత ఉద్యోగాలలో ఉన్నత పదవులలో ఉన్నారని తెలిపారు. దేశ, విదేశాలలో మంచి పోస్టులలో ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నారని గుర్తు చేస్తూనే.. తను కూడా ఈ కళాశాలలో డిగ్రీ చదివినట్లు చెప్పారు. అయితే, ఇక్కడ చదివి ఈ కళాశాల ప్రిన్సిపాల్‌గా రావడం తనకు దేవుడు ఇచ్చిన వరం అని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎంవీఎస్ కళాశాలను ఏ గ్రేడ్ సాధించాలన్నదే తన లక్ష్యమని తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పలు విషయాలు వివరించారు.

● ఎంవీఎస్ కళాశాలలో ఏ విధమైన డిగ్రీ, పీజీ కోర్సులు ఉన్నాయి..

కళాశాలలో డిగ్రీ సంబంధించి మొత్తం 43 కోర్సులు ఉన్నాయి. ఇందులో 3,400 మంది విద్యార్థులు చదువుతున్నారు. పీజీకి సంబంధించి మొత్తం ఏడు కోర్సులు ఉన్నాయి. ఇందులో కూడా సుమారు మూడు వేలకుపైగా విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియంలో కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

● పాలమూరు యూనివర్శిటీకి అనుబంధంగా ఉందా..?

ఎంవీఎస్ డిగ్రీ కళాశాల పాలమూరు యూనివర్శిటీకి అనుబంధంగానే కొనసాగుతున్నది. ఎంవీఎస్ కళాశాల అటానమస్ కళాశాలగా గుర్తింపు పొందింది. కళాశాలలో జరిగే పరీక్ష, ఫలితాలు కళాశాల పరిధిలోనే ఉంటాయి.

● న్యాక్ గుర్తింపు వచ్చిందా...?

కళాశాలకు న్యాక్ గుర్తింపు 2022లో వచ్చింది. 2.78 సీజీపీఏతో బీడబుల్‌ప్లస్ కేటగిరిలో ఉంది. తమ కళాశాలను మరిన్ని పాయింట్‌లు పెంచుకొని ఏ గ్రేడ్‌కు తీసుకు రావాలన్నదే తన లక్ష్యం. ఇందుకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు అందరూ ఎంతో కృషి చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కళాశాలల్లో మహబూబ్‌నగర్ ఎంవీఎస్ కళాశాలకు గుర్తింపు ఉంది.

● ప్రతీ ఏటా డిగ్రీ, పీజీలో ఫలితాలు ఎలా వస్తున్నాయి...?

ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో మంచి ఫలితాలు వస్తున్నాయి. సెమిస్టర్ విధానంలో ఏడాదికి రెండుమార్లు విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఇందులో 85 శాతం నుంచి 90 శాతం మంది విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవుతున్నారు.

● డిగ్రీ, పీజీ విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ ఏమైనా వచ్చాయా...?

కళాశాలలో చివరి సంవత్సరం చదివే విద్యార్థులకు ప్రతీ ఏటా వంద మందికి పైగా వివిధ కంపెనీలలో ప్లేస్‌మెంట్ అవకాశాలు వస్తున్నాయి. పలువురు విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకుంటున్నారు.

● విద్యార్థులకు సరిపడా గదులు, వసతులు ఉన్నాయా?

విద్యార్థులకు సరిపడా గదులు అవసరం ఉంది. ఇందుకు సంబంధించి ప్రధాన మంత్రి ఉసా బిల్డింగ్ నిర్మాణం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేశాం. అది మంజూరు అయితే పది కోట్ల నిధులు వచ్చే అవకాశం ఉంది.

● కళాశాల 60 ఏళ్ల ఉత్సవాలు ఎప్పుడు నిర్వహిస్తున్నారు?

ఎంవీఎస్ కళాశాల ఏర్పడి 2025తో 60 ఏళ్లు కావస్తున్నందున 2025 ఫిబ్రవరి, మార్చిలో ఇందుకు సంబంధించి వేడుకలు చేసేందుకు పూర్వవిద్యార్థులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. 1965 నుంచి 2023 వరకు చివరి ఏడాది చదివిన విద్యార్థులు పాల్గొంటారు. పెద్దఎత్తున కళాశాలలో ఈ వేడుకలు నిర్వహించేందుకు అల్యూమిని కమిటీగా ఏర్పాటు అయ్యారు. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులను తీసుకువచ్చేవిధంగా స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కృషి చేస్తున్నారు. ఇందుకుగాను స్థానిక ఎమ్మెల్యే, పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

జిల్లా మహిళా సమాఖ్య

పెట్రోల్ బంక్

- ● మహిళలే పెట్రోల్ బంక్ నిర్వహణ
- ● సింగారం చౌరస్తాలో కొనసాగుతున్న పనులు
- ● డిసెంబరులో ప్రారంభానికి సన్నాహాలు


పెట్రోల్ బంక్ కోసం వచ్చిన పైపులు, పంపుసామగ్రి

నారాయణపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద పలు యూనిట్లను నెలకోల్పుతున్నారు. ఇందులో భాగంగా నారాయణపేట జిల్లాలో తొలిసారి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డిలు మహిళల నిర్వహణ కోసం పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సింగారం చౌరస్తాలో గల ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయడంతో పనులు ప్రస్తుతం పారంభమయ్యాయి. డిసెంబర్‌లో పెట్రోల్ బంక్‌ను ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 11 మండల సమాఖ్యలు ఉండగా గ్రామైక్య సంఘాలు 353 ఉన్నాయి. పొదుపు సంఘాలు 8,196 ఉండగా 93,892 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. గ్రామంలో ఉన్న పొదుపు సంఘాలన్ని కలిపి గ్రామైక్య సంఘంగా ఏర్పడతాయి. ఇవన్నీ మండల సమాఖ్య, మండల సమాఖ్యలన్ని జిల్లా సమాఖ్యలో భాగంగా ఉంటాయి. జిల్లాలోని సంఘాల బలోపేతానికి జిల్లా సమాఖ్య ప్రణాళికలు రూపొందిస్తున్నది. క్షేత్రస్థాయిలో అంశాలపై నెలకోసారి నిర్వహించే జిల్లా సమాఖ్య సమావేశంలో చర్చిస్తారు. ఆదాయ వనరులు పెంపొందించుకునేందుకు పెట్రోల్‌బంకు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

సింగారం చౌరస్తా డీఆర్‌డీఏ కార్యాలయం సమీపంలో 300 గజాల ప్రభుత్వ స్థలం పెట్రోల్ బంక్‌కు కేటాయించారు. భారత్ పెట్రోలియం యాజమాన్యం పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేయనున్నారు. గత సెప్టెంబరు నెలలోనే జిల్లా మహిళా సమాఖ్యకు 20 సంవత్సరాల పాటు నిర్వహణ ఒప్పందం కుదిరింది. స్థలం ప్రభుత్వం సమకూర్చగా మిగతా నిర్మాణపు పనులు భారత్ పెట్రోల్ బంక్ చేస్తుండగా, చిన్న చిన్న పనులతో పాటు డీజిల్, పెట్రోల్ కొనుగోళ్లు తదితర వాటిని జిల్లా మహిళా సమాఖ్య నుంచి ఖర్చు చేసి పెట్రోల్ బంక్ నిర్వహణ మొత్తం జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు చూసుకుంటారు. బంక్‌తో మహిళలకు దాదాపు పది మంది వరకు రోజూ ఉపాధి లభించనుంది. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పలు రంగాలలో రాణించేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది.

మహిళలు ఆర్థికంగా రాణించేందుకు దోహద పడుతుంది



జిల్లా మహిళా సమాఖ్యకు ప్రభుత్వం రాష్ట్రంలోనే తొలిసారి పెట్రోల్ బంక్ నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తుండటం వల్ల మహిళలు ఆర్థికంగా రాణించేందుకు దోహద పడుతుంది. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డిలు మహిళల పరంగా అభ్యున్నతికి తోడ్పటునందిస్తున్నారు. పనులు చురుకుగా సాగుతున్నాయి. త్వరలో ప్రారంభం అవుతుంది. ప్రభుత్వ సహకారంతో మహిళలకు ఉపాధి లభిస్తుంది. నాణ్యమైన పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకుంటాం. జిల్లా మహిళా సమాఖ్య ప్రభుత్వానికి రుణపడి ఉంటుంది. తొలి పెట్రోల్ బంక్ డిసెంబర్‌లో ప్రారంభం కానుంది.

- చంద్రకళ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, నారాయణపేట జిల్లా

వరి కొయ్యలకు మంట.. దిగుబడికి తంట

- ● గడ్డిని కాల్చుతున్న రైతులు
- ● కోల్పోతున్న సేంద్రియ కర్బనం
- ● పెరుగుతున్న వాయు కాలుష్యం
- ● అవగాహన కల్పించడంలో అధికారుల విఫలం


కొత్తకోట శివారు పొలంలో వరికొయ్యకు నిప్పు పెట్టిన రైతులు

కొత్తకోట, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసుకున్న వరి కొయ్యకు రైతులు మంట పెట్టి దిగుబడి రాక తంటాలు పడుతున్నారు. పశుసంపద తగ్గిపోవడంతో గడ్డిని ఎవరూ తీసుకెళ్లడంలేదు. దీంతో మళ్లీ పంట సాగుకు ఇబ్బందిగా ఉంటుందని గడ్డికి నిప్పుపెట్టి కాల్చి బూడిద చేస్తున్నారు.

తగ్గుతున్న సేంద్రియ కర్బనం..

పొలంలో పంట అవశేషాలను కాల్చి బూడిద చేయడంతో భూమి సేంద్రియ కర్బనం కోల్పోతోంది. టన్నుగడ్డిని కాల్చడంతో ఐదు కిలోల నత్రజని, మూడు కిలోల భాస్వరం, 25 కిలోల పొటాష్ కోల్పోతుందని అధికారుల ద్వారా తెలిసింది. దీంతో నేలలో ఉష్ణోగ్రత పెరిగి పొలంలోని పోష కాలను మొక్కలకు అందించే సూక్ష్మజీవులు చనిపోతాయి. భూమిలో సేంద్రియ కర్బనం తగ్గి విష వాయువులు వెలువడి పంట దిగుబడిపై ప్రభావం చూపుతోంది.

అవగాహన కల్పించడంలో విఫలం..

గడ్డిని ఎరువుగా చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం అవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. పంట వ్యర్థాలను పశువులకు మేత, వంట చెరుకు, బయోగ్యాస్, కంపోస్టు ఎరువు తయారీకి వాడుకోవాలి. లేదా పంట అవశేషాలను మట్టిలో కలియ దున్ని భూసారం పెంచుకోవాలి. కానీ అధికారులు అవగాహన కల్పించకపోవడంతో నిప్పు పెట్టి వాయు కాలుష్యానికి కారకులవుతున్నారు. అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహించి వరికొయ్యలకు నిప్పు పెట్టకుండా అవగాహన కల్పించాలి.

గడ్డిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



రైతులు వరి గడ్డిని ఎరువుగా సద్వినియోగం చేసుకోవాలి. గడ్డిని పొలం నుంచి తరలించకుంటే.. పొలంలో కలియదున్ని మురగనిస్తే.. ఎరువుగా మారి నేల సారవంతమవుతోంది. నీళ్ల ఎక్కువగా పెట్టి ఒక సాలు దున్నిన తర్వాత ఎకరాకు సంచి చొప్పున సల్ఫేట్ చల్లితే, గడ్డి మురిగి ఎరువుగా మారుతుంది.

- దామోదర్, ఏడీఏ

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి కేసులో ముగ్గురి రిమాండ్

- ప్రజాప్రతినిధుల ఒత్తిడితో ఒకరిని తప్పించారనే ఆరోపణ

- రిమాండ్ నుంచి తప్పించిన యువకుడిపై గతంలోనూ పలు కేసులు

గద్వాల క్రైం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నలుగురు యువకులు తప్పతాగి తమ బైక్‌కు సైడ్ ఇవ్వనందుకు మద్యం మత్తులో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన కేసులో పోలీసులు ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు. ఓ యువకుడిని ప్రజాప్రతినిధి అండదండలతో రిమాండ్ నుంచి తప్పించారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా సమీపంలో ఆదివారం కర్నూల్ నుంచి గద్వాలకు వస్తున్న బస్సు డ్రైవర్ రఫీని జిల్లా కేంద్రంలోని జ్ఞానేశ్వర్, హరికృష్ణ, సర్దార్‌తో పాటు మరో యువకుడు మద్యం మత్తులో దాడి చేశారు. ఆదివారం నలుగురిపై పట్టణ ఎస్ఐ కల్యాణ్‌కుమార్ కేసు నమోదు చేశారు. అయితే సోమవారం ఓ యువకుడిని వదిలిపెట్టి ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. రిమాండ్ నుంచి యువకుడిని తప్పించేలా ఓ ప్రజాప్రతినిధి జిల్లా పోలీస్ అధికారులపై ఒత్తిడి చేసినట్లు ఆనోట.. ఈ నోట వైరల్ అయ్యింది. రిమాండ్ నుంచి తప్పించిన యువకుడు గతంలో నాలుగు సార్లు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఆదివారం దాడితో ఐదు కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఈ యువకుడు ఓ మాజీ ప్రజాప్రతినిధికి కీలక వ్యక్తిగా వ్యహరిస్తుండటంతో హైదరాబాద్‌లోని ఓ నాయకుడి నుంచి జిల్లా పోలీస్ అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆ యువకుడు రిమాండ్ నుంచి తప్పించాలని ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం


శివాలయ ఆవరణలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

అమరచింత, నవంబరు 25: కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా శివాలయంలో భక్తులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం జరుపుకొన్నారు. వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలోని కృష్ణా నగర్ శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో ప్రతీ ఇంటి నుంచి జ్యోతి వెలిగించి మహిళలు తమ భక్తిని చాటుకున్నారు. శివనామస్మరణతో కాలనీ మార్మోగింది. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అర్చకులు శివానంద్, మేర్వ రాజు, గొల్ల రాజు, పారుపల్లి శ్రీనివాసులు, పుట్టపల్లి శాంతన్న, రాచూరి పద్మ, శిరీష, ఉప్పరి పద్మ, మణెమ్మ, మాధవి పాల్గొన్నారు.

బొలెరో వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

తెలకపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలోని కార్వంగలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం సాయంత్రం సవరయ్య (80) ఇంటి వద్ద కూర్చొని ఉండగా, బొలెరో వాహనం రివర్స్ తీసుకుంటుం డగా వృద్ధుడు పైకి వెళ్లింది.

దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ల సూచన మేరకు హైదరాబాద్ తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు.

ర్యాలంపాడు రిజర్వాయర్‌కు మరమ్మతులేవీ?


మూడేళ్ల క్రితం నీటితో కళకళలాడిన ర్యాలంపాడు రిజర్వాయర్ (ఫైల్)

గద్వాల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పాలమూరు ప్రాజెక్టుల పురోగతి కోసం ఇరిగేషన్ శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు రెండు నెలల క్రితం గట్టు, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాలపై సమీక్షించారు. అందులో ప్రాజెక్టుల ఈఎన్‌సీ ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీలను అరికట్టేందుకు రెండు నెలల్లో టెండర్లు పిలిచి రబీలో పనులు ప్రారంభిస్తాం.. ఖరీఫ్‌లో నాలుగు టీఎంసీల నీరు నిల్వ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ నిపుణులు సూచించిన మూడు ప్రతిపాదనల్లో ఒక్క దానిపై ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదు. దీనిని బట్టి చూస్తే వచ్చే ఖరీఫ్ నాటికి కూడా పనులు పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. నెట్టెంపాడు ప్రాజెక్టులో ర్యాలంపాడు రిజర్వాయర్ గుండెకాయలాంటిది. ప్రాజెక్టు స్థిరీకరించిన ఆయకట్టు రెండు లక్షలు కాగా.. ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారనే 1.37 లక్షల ఎకరాలకు సాగురు అందాలి. అంతేకాకుండా ఐదు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లను కూడా దీని ద్వారనే నింపాల్సి ఉంటుంది.

రెండేళ్ల క్రితమే నిపుణుల కమిటీ నివేదిక

ర్యాలంపాడు రిజర్వాయర్ 2012 నుంచి 2020 వరకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగునీటిని అందించింది. 2020లో లీకేజీల సమస్య మొదలైంది. 2021నాటికి మరింత పెరిగి రిజర్వాయర్ కట్టపై వత్తిడి పెరిగింది. దానికి కిందనే ర్యాలయంపాడు గ్రామం ఉండటంతో 2021 అక్టోబరులో నిపుణుల కమిటీ పరిశీలించి నాలుగు టీఎంసీల నుంచి రెండు టీఎంసీలకు నిల్వ సామర్థ్యం తగ్గించి మరమత్తులకు నివేదించింది. అప్పటి నుంచి నేటి వరకు ప్రతీ ఏడాది రబీలో క్రాప్ హాలి డే ప్రకటిస్తున్నారు. ప్రభుత్వం 2022 మార్చిలో సర్వే నిర్వహించేందుకు రూ.93 లక్షలతో టెండర్ల ద్వారా ప్రయివేటు ఏజెన్సీకు అప్పగించింది. అదే ఏడాది సెప్టెంబరులో నివేదిక ఇచ్చినా ఇప్పటి వరకు నిర్ణయాలు తీసుకోకుండా నాన్చుడు ధోరణి ప్రదర్శిస్తున్నారు.

రిజర్వాయర్ లీకేజీలను అరికట్టేందుకు నిపుణుల కమిటీ మూడు ప్రతిప్రాదనలు ఇరిగేషన్ అధికారుల ముందు పెట్టింది. మొదటిది రిజర్వాయర్ కట్ట రివిట్‌మెంటు తొలగించి సాంకేతికతో కూడిన మెంబ్రిన్ షీట్‌లు వేసి గ్రావెల్ నింపి మళ్లీ కాంక్రీట్‌తో రివిట్‌మెంటు పర్చాలని ఇచ్చినట్లు తెలుస్తోంది. రెండోది ఎల్‌డీపీ షీట్ వేయడం రిజర్వాయర్ కట్ట లీకేజీల వరకు తొలగించి ఎల్‌డీపీ షీట్ వేస్తూ మళ్లీ గ్రావెట్‌లో గట్టి పరుస్తూ రివిట్‌మెంటు వేయడం దీనికోసం రూ.153 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. మూడోది రిజర్వాయర్ కింది నుంచి గ్రౌటింగ్ చేస్తూ గ్రావెల్ నింపి కట్టను విస్తరింపజేయడం. ఇరిగేషన్ మంత్రి సమీక్షలో ఈఎన్‌సీ ఈ పద్ధతిలోనే పనులు చేసి ఖరీఫ్ నాటికి నాలుగు టీఎంసీలు నిల్వ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఈ మూడింటిలో ఇప్పటి వరకు దేనిని ఫైనల్ చేయకపోవడంతో ఈ ఏడాది కూడా పనులు పూర్తయ్యేది కష్టమే అనిపిస్తున్నది.

గట్టు ఎత్తిపోతలకు ర్యాలంపాడే ఆధారం

కరువుపీడిత ప్రాంతమైన గట్టు, కేటీదొడ్డి మండలాలను సస్యశ్యామలం చేసేందుకు రూ.553 కోట్లతో నిర్మిస్తున్న గట్టు ఎత్తిపోథల పథకానికి ర్యాలంపాడు రిజర్వాయరే ఆధారం. దీని నుంచి 2.80టీఎంసీలను ఎత్తిపోసి 33వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. ఇందుకోసం గజ్జలమ్మ గుట్ట దగ్గర 1.32 టీఎంసీ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. వీటిని కూడా మంత్రులు పరిశీలించారు. ఇలా అన్నిటికీ ఆధారమైన ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీల సమస్యను పరిష్కరించకపోతే మొత్తం ప్రాజెక్టుపైనే ప్రభావం పడే సరిస్థితి ఉంది.

సాగునీటికి కష్టాలే

ర్యాలంపాడు రిజర్వాయర్ రెండు టీఎంసీలకు పరిమితం కావడంతో సాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. 1.37లక్షల ఎకరాలకు పూర్తిస్థాయిలో నీరందడం లేదు. చివరి ఆయకట్టు రైతులు ఇబ్బంది పడుతున్నారు. కృష్ణానదికి వరదలు ఉన్నప్పుడే ఎత్తిపోసుకోవాలి. వరదలు తగ్గిపోతే ఎత్తిపోసే అవకాశం లేదు. ర్యాలంపాడు కింద ఉన్న ఐదు రిజర్వాయర్లను నింపుకొని ఖరీఫ్‌లో గట్టెక్కిన రబీలో సాగునీరు అందడం లేదు.

నిపుణులు నిర్ణయం తీసుకుంటారు



నిపుణుల కమిటీ సూచించిన వాటిపై త్వరలో కమిటీ ఫైనల్ చేస్తుంది. ఇప్పటికే ఒక ఎల్‌డీపీ షీట్‌వేసి లీకేజీలను అరికట్టేందుకు రూ. 153కోట్లతో ప్రతిపాదించాం. కానీ నిర్ణయం తీసుకోలేదు. ఏ నిర్ణయం తీసుకున్నా.. వేసవి నాటికి టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తాం

- రహిముద్దీన్, ఇన్‌చార్జి ఎస్ఈ, గద్వాల

భార్యను చంపిన భర్త

- సెప్టిక్ ట్యాంకులో పూడ్చివేత

భూత్పూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఓ భర్త తన భార్యను చంపి సెప్టిక్ ట్యాంకులో పూడ్చి వేశాడు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని వెల్కిచర్ల గ్రామంలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మారేపల్లి నారమ్మ(45), వెంకటయ్య భార్యాభర్తలు. నారమ్మ ఇంటి పనులు చేస్తుండగా, వెంకటయ్య గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. వీరి కుమారుడు భరత్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 17న నారమ్మ కనిపించకుండా పోయిందని, వెంకటయ్య కుమారుడికి ఫోన్ చేసి చెప్పాడు. దీంతో గ్రామానికి చేరుకున్న భరత్, తల్లి ఆచూకీ కోసం తెలిసిన బంధువుల ఇళ్లలో వెతికాడు. అయినా ఆచూకీ లభించకపోవడంతో ఈ నెల 21న కుమారుడు భరత్ తన తండ్రితో కలిసి భూత్పూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ చంద్రశేఖర్ మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టాడు. అయితే సోమవారం ఉదయం నారమ్మ ఇంటి పరిసర ప్రాంతాల్లో దుర్వాసనతో నిండిపోయి కంపు కొడుతుండటంతో చుట్టుపక్కల వారు పరిశీలించారు. సెప్టిక్ ట్యాంకులో శవమై పడి ఉన్న నారమ్మ మృతదేహాన్ని పోలీసులు, భూత్పూర్ సీఐ రామకృష్ణ పరిశీలించారు. నారమ్మ మృతదేహం సెప్టిక్ ట్యాంకులో కుళ్లిపోయి ఉన్న స్థితిలో గుర్తించారు. భార్యాభర్తల గొడవల కారణంగా ఈ హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లుగా గ్రామస్థులు తెలిపారు.

మృతదేహాన్ని పోస్టుమార్టు నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసును భూత్పూర్ సీఐ రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడిపై వీధి కుక్కల దాడి

అలంపూర్ చౌరస్తా, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో రోజురోజుకూ వీధి కుక్కల బెడద పెరుగుతుంది. సోమవారం జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం బొంకూరు గ్రామంలో ఎనిమిదేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. గ్రామానికి చెందిన కుర్వ శేషు కుమారుడు వెంకటేష్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో రెండోతరగతి చదువుతున్నాడు. సోమవారం బడికి వెళ్లాక ఇంటర్వేల్ సమయంలో ఆడుకోవడానికి బయటకు వచ్చాడు. అక్కడే తచ్చాడుతున్న వీధి కుక్కలు పిల్లలపైకి వెళ్లాయి. అందులో ఒక కుక్క వెంకటేష్‌ను కరిచి గాయపరచడంతో మానవపాడు ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు తండ్రి శేషు తెలిపారు.

స్పోర్ట్స్ బాక్స్

బాక్సింగ్‌లో మెరిసిన సంజీవ



బాక్సింగ్ పోటీలో విజేతగా నిలిచిన సంజీవ

అయిజ టౌన్ : నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా, అయిజ పట్టణానికి చెందిన సంజీవ అనే విద్యార్థి బాక్సింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మన్ననలు అందుకున్నాడు. హైదరాబాదులో ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 విభాగం బాక్సింగ్ పోటీల్లో ఆయన సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. కరీంనగర్ సైనిక్ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సంజీవ ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూరులో ఐఎస్ఎల్, వరంగల్ జిల్లా తొర్రూరులో ఎస్‌జీఎఫ్ అండర్-17 విభాగంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లోనూ వెండి పతకాలు సాధించాడు. గత సంవత్సరం హైదరాబాదులో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్ - 19 బాక్సింగ్ విభాగంలో సల్వర్ మెడల్ సాధించినట్లు కోచ్ శ్రీకాంత్ తెలిపారు.

నేషనల్ కరాటే టోర్నీలో విద్యార్థుల ప్రతిభ



కరాటే టోర్నీలో విజేతలైన విద్యార్థులతో శిక్షకులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, నవంబర్ 25 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్లలో ఈనెల 24న నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే టోర్నీలో జిల్లా కేంద్రంలోని డ్రాగన్ షోటోకాన్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి అభినందనలు అందుకున్నారు. ఈ పోటీల్లో ఆరిఫ్, మనోవికాస్, హర్షవర్ధన్, నవనీత్, శశాంక్, గౌతమ్, పవన్‌నాయక్ బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో వారిని డ్రాగన్ షోటోకాన్ అర్బన్ అధ్యక్షుడు మోసిన్ అభినందించారు. కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకటరాములు, జాన్ పాల్గొన్నారు. అలాగే ఆర్కే స్పోర్ట్స్ కరాటే డూ అర్బ్ విద్యార్థి జయదీప్ గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించాడు. తన్విత, రేవంత్ వెండి పతకాలను సొంతం చేసుకున్నట్లు సిల్వర్ ఫౌండర్ రవికుమార్ తెలిపారు.



జయదీప్‌కు బహుమతి అందిస్తున్న నిర్వాహకులు



వనపర్తి పట్టణంలో పట్టుకున్న నాగు పామును చూపిస్తున్న కృష్ణ సాగర్ (ఫైల్)

సర్పాలకు స్నేహితుడు



ప్రకృతి ప్రేమికుడు చీర్ల కృష్ణ సాగర్

» పాములు, పక్షుల సంరక్షణకు ఎల్లప్పుడూ సిద్ధం » పర్యావరణ పరిరక్షణ కోసం పాదయాత్ర

వనపర్తి క్రైమ్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి పట్టణానికి చెందిన హోంగార్డు చీర్ల కృష్ణ సాగర్ జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఒక వైపు విధులు నిర్వర్తిస్తూనే పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నాడు. జనావాసాల్లోకి వచ్చిన పాములు, మొసళ్లు, ఇతర జంతువులను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేస్తున్నాడు. అలాగే గాయపడిన పక్షులకు అవసరమైన వైద్యం చేయించి స్వస్థత చేకూరేవరకు సంర క్షించి చెట్లపై విడిచి పెడ్తున్నాడు.

కదిలించిన సంఘటన

కృష్ణసాగర్ పది సంవత్సరాల క్రితం తన పొలంలో నడుచుకుంటూ వెళ్తుండగా జెర్రిపోతు పాము కాటు వేయడంతో దాన్ని పట్టుకుని చంపేశాడు. దాన్ని తీసుకుని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాడు. ఆ పాము విషపూరితమైన దా కాదా అని గుర్తించని వైద్యులు, అతడికి యాంటీ స్నేక్ బైట్ ఇంజక్షన్ ఇవ్వడంతో అతడి పరిస్థితి విషమించింది. దీంతో మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించడంతో కోలుకున్నాడు. ఆ తరువాత తనను కాటు వేసిన జెర్రిపోతు విషపూరితమైనది కాదని తెలుసుకున్నాడు. అనవసరంగా ఓ పామును చంపివేశానన్న భావన అతడిని తీవ్రంగా బాధించింది.

పాముల సంరక్షణ వైపు అడుగులు

ఆ సంఘటన తర్వాత అతడు పాముల సంరక్షణ వైపు అడుగులు వేశాడు. జనావాసాలు, ఇళ్లలోకి వచ్చిన చిన్న చిన్న పాములను పట్టుకుని అడవిలో వదిలేయడం మొదలు పెట్టాడు. వాటిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అవి వైరల్ అయ్యాయి. కొద్ది రోజులకు పాములను పట్టుకునే కిట్టుతో పాటు మరికొన్ని పరికరాలను దాతల సహాయంతో సేకరించుకున్నాడు. వనపర్తి పట్టణంతో పాటు, చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కడైనా పాములు కనిపిస్తే తనకు సమాచారం ఇవ్వాలని సోషల్ మీడియాలో మెసేజ్ పెట్టి, తన మొబైల్ నెంబర్ ఇవ్వడంతో విస్తృత ప్రచారం లభించింది. వనపర్తితో పాటు జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా మనుషులకు హాని కలిగించే పాములు, మొసళ్లు, అలాగే పక్షులు వంటివి కనిపిస్తే స్థానికులు వెంటనే కృష్ణ సాగర్‌కు ఫోన్ చేస్తున్నారు. వెంటనే అతడు అక్కడికి చేరుకొని వాటిని పట్టుకొని, అవసరమైతే వైద్యం చేయిస్తున్నాడు. అనంతరం వాటిని సురక్షితంగా అటవీ ప్రాంతంలో వదిలేస్తున్నాడు.

అందుబాటులో 24 గంటలు

ఇంట్లోకి పాము వచ్చిందని ఎవరు ఏ సమయంలో ఫోన్ చేసినా కృష్ణసాగర్ 24 గంటలు అందుబాటులో ఉంటున్నాడు. వెంటనే అక్కడికి చేరుకొని దాన్ని పట్టుకుంటున్నాడు. విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని అక్కడికి వెళ్తున్నాడు. చాకచక్యంగా పామును పట్టుకొని సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలేస్తున్నాడు. అర్ధరాత్రి వేళ ఫోన్ వచ్చిన శ్రమగా భావించకుండా, ఎవరి దగ్గర డబ్బు ఆశించకుండా వెళ్తుంటాడు. అనుభవంతో తాను నేర్చుకున్న విద్యను మరికొందరికి నేర్పించాడు. అతడు అందుబాటులో లేనప్పుడు వారు వెళ్లి పాములను పట్టుకుంటారు.

250 కిలోమీటర్లు - వెయ్యి మొక్కలు

పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సహాయకులు గోపాల్, దేవేందర్‌లతో కలిసి అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ ఏడాది జూన్ 22 నుంచి జూలై తొమ్మిది వరకు కొనసాగిన యాత్రను అలంపూర్ వద్ద రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి ప్రారంభించారు. దారి పొడవునా ప్రజలతో మాట్లాడుతూ, పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగాడు. కిలోమీటరుకు నాలుగు మొక్కల చొప్పున, 250 కిలోమీటర్ల మేర దాదాపు వెయ్యి మొక్కలు నాటారు. అంతకు ముందు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పాములు పట్టుకున్న చోట, తనకు సమాచారం ఇచ్చిన వారితో అక్కడే ఐదు మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. కృష్ణసాగర్ సేవలను గుర్తించిన పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, సినీ ఇండస్ట్రీ పెద్దలు అభినందించి, సన్మానించారు.

7100 పాములు, 31 మొసళ్లు

కృష్ణ సాగర్ ఇప్పటి వరకు వివిధ ప్రాంతాల్లో దాదాపు 7,100 పాములను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేశాడు. అలాగే ఊర్లు, పొలాల్లోకి వచ్చిన 31 మొసళ్లను పట్టుకొని కృష్ణానదిలో వదిలేశాడు. పట్టుకునేటప్పుడు గానీ, ఇతరుల చేతుల్లో గానీ పాములు గాయపడితే, వాటిని పశువైద్యుల దగ్గరికి తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స చేయిస్తాడు. పంటల సంరక్షణ కోసం రైతులు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలకు తగిలి గాయపడిన నెమళ్లు, జింకలను కాపాడి వైద్యం చేయించాడు. కొంత కాలం తన వద్దే ఉంచుకొని వాటికి స్వస్థత చేకూరిన తర్వాత అడవిలో వదిలేశాడు.

ప్రభుత్వం సహకారం అందించాలి



దాదాపు పది సంవత్సరాల నుంచి ఒక్కరి దగ్గర కూడా రూపాయి ఆశించకుండా ఇళ్లలోకి వచ్చిన పాములను పట్టుకొని అటవీ ప్రాంతంలో వది లేస్తున్నాను. ప్రాణాపాయస్థితిలో ఉన్న అటవీ జంతువులను, పొలాలు, చెరువులు, కుంటల్లోకి వచ్చిన మొసళ్లను చాకచక్యంగా పట్టుకొని నదిలో విడిచిపెడుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందిస్తే, ఆసక్తి గల యువతీ యువకులకు పా ములు పట్టడంలో మెళకువలను నేర్పించేందుకు సిద్ధంగా ఉన్నాను.

- కృష్ణసాగర్



అలంపూర్‌లో కృష్ణసాగర్ పాదయాత్రను ప్రారంభిస్తున్న చిన్నారెడ్డి



కాశీంనగర్‌లో గాయపడిన గద్దను రైతులతో కలిసి పట్టుకున్న సాగర్



కొండ చిలువను అడవిలో వదిలేందుకు తీసుకెళ్తున్న సాగర్, మిత్రులు

చెరువులో పడి వృద్ధుడి మృతి

బిజినేపల్లి, నవంబ రు 25 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినేపల్లి మండలం, మహాదేవునిపేట గ్రామానికి చెందిన సత్తయ్య (60) మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. సోమవారం ఆయన మృత దేహం పెద్ద చెరువులో తేలింది. ఆ దారిలో పొలాలకు వెళ్తున్న రైతులు శవాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీశారు. స్థానికులు గుర్తించడంతో, కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కేఎల్ఐ కాలువలో పడి అటెండర్ మృతి



జగదీశ్వర్ (ఫైల్)

బిజినేపల్లి, నవంబ రు 25 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ మం డ లం తూడుకుర్తికి చెందిన చింతలపల్లి జగదీశ్వర్ (42) కేఎల్ఐ కాలువలో పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జగదీశ్వర్ భార్య కీర్తి, ఇద్దరు పిల్లలతో కలిసి జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నాడు. డిప్యుటేషన్ పై నాగర్‌కర్నూల్ జెడ్పీ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం స్వగ్రామంలో ఉన్న పొలానికి వెళ్లిన ఆయన ఇంటికి తిరిగి రాలేదు. శాయిన్‌పల్లి సమీపంలో ఉన్న కేఎల్ఐ కాలువలో మృత దేహం ఉందని, స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడికి చేరుకొని శవాన్ని బయటకు తీసి పరిశీలించారు. చనిపోయినది జగదీశ్వర్‌గా గుర్తించి, ఎంపీడీవో కతలప్పకు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. తన కుమారుడి మృతిపై అనుమానం ఉందని పేర్కొంటూ తల్లి పద్మమ్మ ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జడ్చర్ల మునిసిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన పుష్పలత

జడ్చర్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మునిసిపల్ చైర్‌పర్సన్‌గా పుష్పలత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు కార్యాలయంలో పూజ లు చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్‌లు, అధికారులు, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



సమీక్షా సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ పుష్పలత, హాజరైన అధికారులు, కౌన్సిలర్లు

తాగునీటి సరఫరాపై సమీక్ష

మునిసిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన పుష్పలత, పట్టణంలోని వార్డుల్లో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. కొన్ని వార్డుల్లో మిషన్ భగీరథ నీరు పది రోజులకోసారి సరఫరా అవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆమె తెలిపారు. నీటి సరఫరా సక్రమంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, నందకిశోర్ గౌడ్, చైతన్య చౌహాన్, శశికిరణ్, కుమ్మరిరాజు, జ్యోతికృష్ణారెడ్డి, చైతన్యగౌడ్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో హార్వెస్టర్ దగ్ధం

పెద్దకొత్తపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : హార్వెస్టర్‌తో మొక్కజొన్న చేను కోస్తుండగా ఇంజన్‌లో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని యాపట్లలో సోమవారం ఈ సంఘటన జరిగింది. నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గంలోని చిన్నంబావి మండలం, వెలగొండ గ్రామానికి చెందిన భూపాల్‌నాయుడు తన హార్వెస్టర్‌తో మొక్కజొన్న చేను కోసేందుకు పది రోజుల క్రితం యాపట్ల గ్రామానికి వచ్చారు. సోమవారం మొక్కజొన్న చేను కోస్తుండగా, హార్వెస్టర్‌లో షాట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న స్థానిక యువకులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అయినా దాదాపు రూ. 25 లక్షల నష్టం జరిగినట్లు యజమాని భూపాల్‌నాయుడు తెలిపారు.



దగ్ధం అవుతున్న హార్వెస్టర్

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ట్రాక్టర్

పెద్దమందడి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలో సోమవారం ఉదయం ట్రాక్టర్ అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో స్తంభం విరిగి ట్రాక్టర్‌పై పడింది. ట్రాక్టర్ స్వల్పంగా దెబ్బతిన్నది. స్థానికులు గమనించి వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరారు.

శిక్షణ ఐఏఎస్‌ల క్షేత్రస్థాయి అధ్యయనం

» పోలేపల్లిలో జడ్పీహెచ్‌ఎస్, తీగలపల్లిలో పోలీస్‌స్టేషన్ పరిశీలన



పోలేపల్లి జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో పాటు తరగతి గదిలో శిక్షణ ఐఏఎస్‌లు

జడ్చర్ల, నవాబ్‌పేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : శిక్షణలో ఉన్న సివిల్ సర్వీసెస్ అధికారులు సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల, నవాబ్‌పేట మండలాల్లో పర్యటించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న ఐఏఎస్‌లు పారుల్‌సింగ్, ఆదిత్యారాయ్, యశ్‌సుమీర్ కుమార్‌కాలె, హరిప్రశాంత్, మాన్సి రాజీవ్‌గోఖలే సోమవారం జడ్చర్ల మండలంలోని పోలేపల్లి గ్రామంలో క్షేత్రస్థాయి అధ్యయనం కొనసాగించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పాఠశాల నిర్వహణ, విద్యాబోధన తీరును పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చొని పాఠాలు విన్నారు. అనంతరం వారితోనే మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంఈవో మంజులా దేవి, గ్రామ కార్యదర్శి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ పరిశీలన

నవాబ్‌పేట మండలంలోని తీగలపల్లి గ్రామంలో సివిల్ సర్వీస్ అధికారులు శరణ్ గోపీనాథ్, కుమార్ శుభం, సౌమ్యామిశ్ర, విశాఖ గుప్త, ఆశుతోష్‌గుప్త పర్యటించారు. నవాబ్‌పేట పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. వివిధ అంశాలపై ఎస్ఐ విక్రంతో చర్చించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేందర్, నాయకులు చెన్నయ్య, ఆశన్న, బాలకృష్ణయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

తెలకపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల పరిధిలోని రాకొండలో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బల్మూరుకు చెందిన పుట్ట మల్లమ్మ(26)కు మతిస్థిమితం తప్పింది. నెల క్రితం తల్లి గారి గ్రామం రాకొండకు వచ్చింది. ఈ నెల 23న రాత్రి పొలం వద్ద పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు గమనించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. ఆమె తల్లి చాపల వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బండెనుక బండి కట్టి..

» కురుమూర్తి క్షేత్రానికి తరలివస్తున్న ప్రజలు

» జనంతో కళకళలాడుతున్న జాతర మైదానం » దాసంగాలు సమర్పిస్తున్న భక్తులు

చిన్నచింతకుంట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, చిన్నచింతకుంట మండలం లోని కురుమూర్తి క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ప్రతి రోజు ఎద్దుల బండ్లు, ప్రైవేటు వాహనాల్లో అధిక సంఖ్యలో జనం తరలివస్తున్నారు. క్షేత్రంలో వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 21న ముగిశాయి. అయినా జాతర జోరుగా సాగుతున్నది. ప్రధానంగా మక్తల్, మాగనూరు, నారాయణపేట, రాయిచూరు, గద్వాల, వనపర్తి తదితర ప్రాంతాల నుంచి ప్రజలు ఎద్దుల బండ్లపై వస్తున్నారు. ఎద్దుల మెడలో వేసిన మువ్వల సవ్వడి భక్తులకు వీనుల విందు చేస్తోంది. భక్తులు ముందుగా కోనేరులో స్నానం చేసి, జాతర మైదానానికి చేరుకుంటున్నారు. దాసంగాలను సిద్ధం చేసుకొని స్వామి వారికి సమర్పించి, మొక్కులు తీర్చుకుంటున్నారు. అనంతరం ఉద్దాల మండపంలో ఆశీర్వాదం తీసుకొని, స్వామి వారిని దర్శించుకుంటున్నారు.

దుకాణాల్లో సందడి

జాతర మైదానంలో వెలసిన వివిధ దుకాణాలు కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి. గృహోపకరణాలు, స్టీలు, ఇత్తడి, పాత్రలు, మహిళల అలంకరణ వస్తువులు, గాజులు, ఆట వస్తువుల దుకాణాల్లో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.



కురుమూర్తి ఆలయం వద్ద భక్తుల రద్దీ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సర్వే 95 శాతం పూర్తి

- తహసీల్దార్ సుగుణ



ఖిల్లాఘణపురం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలో నిర్వహిస్తున్న సామాజిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయ కుల గణన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమరేటర్లు ఇప్పటికే 95 శాతం సర్వే పూర్తి చేశారు. గ్రామాలు, తండాల్లో కొన్ని ఇళ్లకు తాళాలు వేసి వలస వెళ్లారు. సోమవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు తెలియజేశారు.

సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేశారా?

సర్వే 95 శాతం పూర్తి చేశాం. మండలంలో 10,140 కుటుంబాలు ఉన్నాయని అంచనా వేయగా ఇప్పటికే సుమారు, 9,600 కుటుంబాల వివరాలను నమోదు చేశాం.

మండలంలో భూ సమస్యలు ఉన్నాయా?

ధరణి పోర్టల్‌లో భూ సమస్యలు ఉన్నాయని రైతుల ద్వారా పిర్యాదులు అందుతున్నాయి. ఆ పిర్యాదులను ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడానికి రెఫర్ చేస్తున్నాం. భూమాత పోర్టల్ వస్తే కొన్ని సమస్యలు మా కార్యాలయం పరిధిలో పరిష్కారం అయ్యే అవకాశం ఉంది.

ప్ర: భూ వివాదాలు ఏయే గ్రామాల్లో ఎక్కువగా ఉన్నాయి.

మండలంలోని ఖిల్లాఘణపురం, సోలీపూర్, మానాజీపేట, కమలొద్దిన్‌పూర్, మల్కాపూర్ గ్రామాల్లో భూ వివాదాలు తరచుగా జరుగుతున్నాయి.

ప్రతీరోజు భూమి రిజిస్ట్రేషన్లు ఎన్ని జరుగుతున్నాయి.

రెండు లేక మూడు భూమి రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి.

ఇసుక అనుమతులు ఎలా ఇస్తున్నారు?

ఇళ్ల నిర్మాణం చేపట్టేవారు గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుమతి పత్రాలతో సంప్రదిస్తే ఆర్ఐ క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మేరకు ఇసుకకు అనుమతులు ఇస్తున్నాం. అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తున్నాం.

న్యూస్ బాక్స్

వేగవంతంగా డేటా ఎంట్రీ

ఆత్మకూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఇంటింట సమగ్ర సర్వేలో నమోదు చేసుకున్న పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో వేగవంతంగా నమోదు చేస్తున్నామని ఆత్మకూరు ప్రత్యేక అధికారి బీరం సుబ్బారెడ్డి తెలిపారు. ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని తహసీల్దార్ చాంద్ పాషా మండల పంచాయతీ అధికారి శ్రీరామ్‌రెడ్డి లతో కలిసి పరిశీలించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

పెబ్బేరు, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ పరిధిలోని పెబ్బేరులో విత్తనాల దుకాణాలను ఏవో షేక్ మున్నా సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన తప్పవన్నారు. కంపెనీ విత్తనాలు మాత్రమే విక్రయించాలని దానికి సంబంధించిన బిల్లులను వెంటనే ఇవ్వాలన్నారు.

రెండు రోజుల జైలు శిక్ష

ఆత్మకూరు, నవంబరు25 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్ డ్రైవ్‌లో ఓ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఆత్మకూరు ఎస్ఐ నరేందర్ తెలిపారు. మద్యం తాగి ద్విచక్ర వాహనం నడుపుతున్న పిన్నంచర్లకి చెందిన భీమన్నను వనపర్తి జిల్లా కోర్టులో హాజరు పరచగా ఆయనకు రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

కబ్జాకు గురైన స్థలం పరిశీలన

శ్రీరంగాపురం, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ఆయిల్ ఫెడ్ స్థలం కబ్జాకు గురైందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్ ఇటీవల హైదరాబాద్‌లో ఆయిల్‌ఫెడ్ కమిషనర్ యాస్మిన్‌భాషను కలిసి వినతి పత్రం ఇచ్చారు. దీంతో సోమవారం హైదరాబాద్ నుంచి ఆయిల్ ఫేడ్ సంస్థ అధికార బృందం వచ్చి కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించారు.

దుప్పట్ల పంపిణీ

పెబ్బేరు, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని వల్లభాపురంలో సత్య సాయి బాబా పుట్టిన రోజు వేడుకల సందర్భంగా సోమవారం నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వ హించి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

యాంటీ డ్రగ్స్ స్క్వాడ్ తనిఖీ

పెబ్బేరు, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసులు యాంటీ డ్రగ్స్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టింది. సోమవారం పోలీసులు డ్రగ్స్, గంజాయిని కొంత మంది యువకులు తీసుకుంటున్నారని తెలుసుకున్న పోలీసులు పెబ్బేరులో పలు టీ స్టాల్స్, బస్టాండు, ధాబాలను తనిఖీ చేశారు.

ట్రాక్టర్లు పట్టివేత

పెబ్బేరు, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : తూముకుంట వాగు నుంచి వాగు నుంచి ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించి, ఇసుక తరలించేందుకు ఉన్న రెండు ట్రాక్టర్లు, జేసీబీని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జరిమానా నిమిత్తం తహసీల్దార్ ఎదుట హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

మూగజీవం.. తీరని దాహం

- గ్రామాల్లో కనిపించని నీటి తొట్లు
- కొత్తవి నిర్మించాలని కోరుతున్న పాడిరైతులు



చాకలపల్లిలో నిర్మించిన నీటి తొట్టి

గోపాల్‌పేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గ్రామాల్లో నీటితొట్లు కనిపించకుండా పోయాయి. రానున్న వేసవిలో మూగజీవాలకు తాగునీరు కరువయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని పాడిరైతులు ఆదోళన వ్యక్తం చేసున్నారు. పది సంవత్సరాలుగా మూగజీవాల నీటి తొట్ల నిర్మాణం ఊసేలేదని రైతులు వాపోతున్నారు. గతేడాది వేసవిలో పశువుల తాగునీటికి తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. కాల్వలు, చెరువులు, కుంటలు ఎండిపోవడంతో పాడి రైతులు తమ పశువులను ఇంటి నుంచి పొలం పనులకు పొలాల వద్దకు వెళ్లి మేత మేసేందుకు వెళ్లి మళ్లీ ఇంటికి తిరిగి వచ్చే వరకు పశువులకు తాగునీరు దొరక్క ఇబ్బందులు ఎదుర్కొన్నామని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక్కో నీటి తొట్టికి రూ.12 వేలు వెచ్చించి నిర్మాణం చేపట్టారు. పర్యవేక్షణ లేకపోవడంతో అవి పూర్తిగా శిధిలమయ్యాయి. పశువైద్యుల గుణాంకాల ప్రకారం మండలంలో 7,200 పాడి పశువులు, 80,100 గొర్రెలు, 8,000 పైగా మేకలు ఉన్నాయిని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పశువుల సంచారం ఎక్కువ ఉండే ప్రదేశంలో నీటితొట్లు ఏర్పాటు చేయాలని పాడి రైతులు కోరుతున్నారు.

బాగా ఇబ్బంది పడ్డాం..



గతేడాది వేసవిలో గొర్రెలు, మేకలకు నీరు దొరకక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కుంటలు ఎండిపోతే మళ్లీ అదే పరిస్థితి వచ్చేలా ఉంది. అధికారులు ముందు జాగ్రత్తతో జీవాలు ఉన్నచోట నీటితొట్లు ఏర్పాటు చేయాలి.

- మహేష్, గొర్రెల కాపారి

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం...



అక్కడక్కడ నీటితొట్లు బాగానే ఉన్నాయి. వాటికి మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకొస్తాం. చాకల్‌పల్లి, ఏదుట్ల గ్రామాల్లో గతేడాది పాడిరైతుల ఇబ్బందులు చూశాం. నీటి తొట్ల నిర్మాణంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

- ఆంజనేయులు, మండల వైద్యాధికారి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



సంక్షేమ శాఖ అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, నవంబరు 25 : సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకే ప్రభుత్వం మెస్ చార్జీలను 40 శాతం పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్ చార్జీలను 40 శాతం ప్రభుత్వం పెంచిందన్నారు. ఫుడ్ పాయిజన్ జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు, వార్డెన్లపై ఉందన్నారు.

సమయ పాలన పాటించాలి

ఖిల్లాఘణపురం : ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ఎంఈవో జయశంకర్ తెలిపారు. మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం మండల విద్యాధికారి జయశంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఆత్మకూరు : పట్టణ కేంద్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలికల వసతి గృహాలను సందర్శించినట్లు ఆత్మకూరు మండల ప్రత్యేక అధికారి బేరం సుబ్బారెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు తహసీల్దార్ చాంద్‌పాషా, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీరామ్‌రెడ్డి, మండల విద్యాధికారి కొండాపురం బాలరాజు లతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు.

వసతులు పరిశీలించిన ఎంపీడీవో

కొత్తకోట : మండలంలోని గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలను ఎంపీడీవో చెన్నమ్మ సోమవారం సందర్శించారు.

కలెక్టర్ ఆ దేశాల మేరకు గురుకులను సందర్శించి మౌలిక వసతులు, భోజనం, కూరగాయలు, నిత్యావసర వస్తువుల నాణ్యతను పరిశీలించారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని ఉమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా జిల్లాలో 19 గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణం కోసం రూ.3.80 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అలాగే 16 అంగన్‌వాడీ భవనాల కోసం రూ.1.28 కోట్లు, ఎంసీసీ పనుల కోసం రూ.7.10 కోట్లు మొత్తంగా 12.09 కోట్లు అంచనా వ్యయంగా మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పనులన్నీ మార్చి 2025 లోపు పూర్తి చేయాలని ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు.

పోలీస్ ప్రజావాణికి 14 ఫిర్యాదులు

వనపర్తి అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 14 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులతో అడిషనల్ ఎస్పీ రాందాస్ తేజావత్ మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత మండలాల ఎస్ఐలను ఆదేశించారు.

అన్నదాన సత్రం ప్రారంభం

ఆత్మకూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి కాలనీలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన సత్రాన్ని ప్రారంభించినట్లు స్థలదాత శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో మొగిలి శ్రీధర్ గౌడ్, గాడి లక్ష్మి నారాయణ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గోపాలకృష్ణ గురుస్వామి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై అవగాహన

అమరచింత, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : నేరాల నియంత్రణ, సీసీ కెమెరాలు ఏర్పాటు, శాంతిభద్రతలపై సోమవారం మండల పరిధిలోని నందిమల్ల ఆర్ఆర్ సెంటర్‌లో ఎస్ఐ సురేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంలో దొంగతనాల నియంత్రణ, గ్రామాల్లో అపరిచితులను పట్టుకోవడానికి ఎంతో ఉపయోగపడుతున్నారు.

చిన్నారులకు ఐరన్ మందులు

పెబ్బేరు, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం చిన్నారులకు ఐరన్ మందులు ఇచ్చారు. మండలంలోని 34 అంగన్‌వాడీ కేంద్రాల్లో 1,146 మంది సున్న నుంచి అయిదు సంవత్సరాలలోపు చిన్నారులు ఉన్నారని తెలియజేశారు.

ఆసుపత్రిలో సదుపాయాలపై నిర్లక్ష్యం తగదు

ఆత్మకూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పీవైఎల్, పీడీఎస్‌యూ నాయకులు ఆరోపించారు. ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్‌గా ఏర్పడినందుకు తగినట్లు సదుపాయాలు కల్పించడం లేదని మండిపడ్డారు. ప్రసాద్, హనుమంత్, అంజనేయులు, రమేష్ పాల్గొన్నారు.

కస్తూర్బాలో మరుగుదొడ్ల నిర్మాణం

పెబ్బేరు, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : కస్తూర్బా పాఠశాలల్లో రూ.15 లక్షలతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారు మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టినట్లు జీసీడీవో సుబ్బలక్ష్మి తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంస్థ వారు నిర్మాణ పనులను పరిశీలించారు. పెద్దమందడి, వీపనగండ్ల, వనపర్తిలోని కస్తూర్బా పాఠశాలలో మరుగుదొడ్లు, బాత్రూం సమస్య పరిష్కరించామని సంస్థ ఆరగనైజర్‌లు అనిల్ తెలిపారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

అమరచింత, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కేసీఆర్‌తోనే తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్‌వి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, ఉద్యమకారుడు నరేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ సాధించిన కేసీఆర్‌తోనే ఈ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

విద్యార్థికి సన్మానం

ఖిల్లాఘణపురం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఖిల్లాఘణపురంకు చెందిన విద్యార్థి ఎరుకలి మహేష్‌ను సోమవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. డిసెంబరు 1న మంచిర్యాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి 10వ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించాలని ఆకాంక్షించారు.

నేడు ఉపాధి పనులకు శంకుస్థాపన చేయాలి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజాపాలన సంబరాల్లో భాగంగా నేడు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనికి శంకుస్థాపన చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. ప్రజాపాలన సంబరాల ఏర్పాట్లలో భాగంగా సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు , ఎంపీడీవోలు, ఎంపీవోలతో వెబ్ ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడానేజ ప్రజా పాలన సంబరాల్లో భాగంగా మంగళవారం ప్రతి గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ ద్వారా నిర్వహించే పనుల్లో ఏదో ఒక కొత్త పనికి శంకుస్థాపన చేయాలని సూచించారు. కొన్ని మండలాల్లో ప్రజాప్రతినిధులు హాజరవుతారని, మిగిలిన చోట్ల మండల ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ సెక్రటరీలు శంకుస్థాపన చేయాలని సూచించారు. సంవిధాన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీల్లోని అమృత్ సరోవర్ సైటల వద్ద రాజ్యాంగ పీఠిక ప్రమాణం చేయాలని తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు పూర్తిచేయాలన్నారు. ఉమాదేవి, జడ్పీ సీఈవో యాదయ్య, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు వెబ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సహకారం శుభ పరిణామం



మాట్లాడుతున్న సంచిత్ గంగ్వార్

వనపర్తి రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో విద్యా వికాసానికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించడం శుభపరిణామమని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. నిర్మాణ్ పార్ట్నర్ షిప్ మేనేజింగ్ స్వచ్ఛంద సంస్థ వారు వనపర్తి జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సోమవారం పట్టణంలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో అదనపు మరుగు దొడ్లు, డైనింగ్ షెడ్‌లకు ప్రారంభోత్సవం చేశారు.

దివ్యాంగుల పెన్షన్ తక్షణమే పెంచాలి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా ,నవంబరు25: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం తక్షణమే పెన్షన్ పెంచాలని కోరుతు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులు ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం తక్షణమే దివ్యాంగులకు రూ.6వేలు పెన్షన్ మంజూరు చేయాలన్నారు.

ఆరు గ్యారెంటీలకు బదులు మౌలిక వసతులు కల్పించాలి



రాజీవ్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

వనపర్తి టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు బదులు ప్రతీపౌరుడికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్‌పీ) జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా నుంచి రాజీవ్ చౌరస్తా వరకు డీఎస్‌పీ నాయకులు ర్యాలీ నిర్వహించి, ప్రధాన రహదారిపై దర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆంజనేయులు మహారాజ్, కురుమయ్య, అశోక్, ఎల్లస్వామి, నత్తి సుధాకర్, ఈశ్వర్, లక్ష్మణ్, తరుణ్ పాల్గొన్నారు.

లోకమంథన్‌లో అమరచింత చేనేత మగ్గం ప్రదర్శన



చేనేత మగ్గంపై వివరిస్తున్న అమరచింత నేత కార్మికులు

అమరచింత, నవంబరు 25 : దేశ సంస్కృతి సాంప్రదాయాల ప్రదర్శన లోకమంథన్ భాగ్యనగర్ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా అమరచింత చేనేత మగ్గం ఏర్పాటు చేసి ప్రదర్శించారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరిగిన లోకమంథన్ భాగ్యనగర్ 2024 కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాల కళాకారులు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రదర్శించారు. ఇందులో అమరచింతకు చెందిన ప్రముఖ చేనేత జరి చీరల వ్యాపారవేత్త మహంకాళి శ్రీనివాసులు, పద్మశాలి సంఘం నాయకులు దేవరకొండ లచ్చన్న ఆధ్వర్యంలో చేనేత కార్మికుల మగ్గాన్ని ఏర్పాటు చేసి వాటి వివరాలు వివరించారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



విశ్వేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిన్నారెడ్డి

ఖిల్లాఘణపురం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రుక్కన్నపల్లిలో సోమవారం ప్రసన్న విశ్వేశ్వర స్వామి ఆలయం ఆవరణలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీప్రసన్న విశ్వేశ్వర స్వామి ఆలయం ఆవరణలో గణపతి, సుబ్రహ్మణ్య నాగ ప్రతిష్ఠాపనను పురోహితులు గోపాల్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య కార్యక్రమాలు కొనసాగాయి. ఆలయ ఆవరణలో ప్రతిష్ఠ హోమాలు యంత్ర విగ్రహాలకు మహా స్థాపనం, యంత్ర, కక్షజ్వాల, స్వామి వారి దర్పణ దర్శనం, మహాబలి ప్రాణ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, శివపార్వతుల కళ్యాణం, హోమం, కలశ పూజలు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రేన్ల ద్వారా భక్తుల శివ నామస్మరణ చేస్తుండగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన చే శారు. ప్రసన్న విశ్వేశ్వర స్వామి ఆల యంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపా ధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్ర త్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆలయాల్లో నిర్వహించే పూజలు గ్రామాల్లో ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

ప్రసన్న విశ్వేశ్వర స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లోని దేవాలయాలు సనాతన ధర్మానికి ప్రతిరూపాలుగా నిలుస్తాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానన్నారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు.

అభివృద్ధికి పాటుపడుతూ.. సేవకుడిగా పనిచేస్తా



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పరిపాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

పెబ్బేర్ రూరల్ : పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీముబార్ పథకాన్ని అందించి అదుకుంటుందని ఎమ్మెల్యే మోఘారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కంచిరావుపల్లి, రంగాపురం, తోమాలపల్లి, పెబ్బేర్, అయ్యవారిపల్లి, పెంచికలపాడు గ్రామాలకు చేందిన లబ్ధిదారులకు చెక్కులకు పంపిణీ చేశారు.

శ్రీరంగాపురం : మండల కేంద్రానికి చెందిన శాంతమ్మకు సీఎంఆర్ఎఫ్ చెక్కును జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.రాజేంద్రప్రసాద్‌యాదవ్ పంపిణీ చేశారు.

పెబ్బేరు : పెబ్బేరు పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

జానపద నృత్య ప్రదర్శనలో మొదటి బహుమతి



విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

పెద్దమందడి, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : వనపర్తి పట్టణంలో నిర్వహించిన బాలల వైజ్ఞానిక ప్రదర్శనతో పాటుగా అదే వేదికగా సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ మద్దిగట్ల, మోజర్ల పాఠశాలల విద్యార్థులు కరెంటు ఆదా అనే అంశంపై వైజ్ఞానిక నమూనాను ప్రదర్శించడంతో పాటు సాంస్కృతిక జానపద నృత్య ప్రదర్శన వివరించారు. జానపద నృత్య విభాగంలో మొదటి బహుమతి సాధించారు. అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, అద్భుతమైన నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థినులకు సోమవారం జీహెచ్ఎం వరప్రసాద్ జ్ఞాపిక, ప్రశంస పత్రం అందించి ప్రశంసించారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



పెద్దగూడెంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి

వనపర్తి రూరల్, నవంబరు 25 : రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వరచారి అన్నారు. సోమవారం వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెంలో సింగిల్‌విండో వరి కొనుగోలు కేంద్రాన్ని అదే విధంగా ఐకేపీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టేందుకు నేడు కలెక్టరేట్ ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దేశ సంపదను కట్టబెట్టే విధంగా ప్రవర్తిస్తున్నదని అన్నారు. పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని అన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెబ్బేరు : మండల పరిధిలోని వల్లభాపురంలో సోమవారం ఎఫ్‌పీసీ(సెర్ప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహిళా రైతు సంఘం సభ్యులు శివమ్మ, లక్ష్మి ప్రారంభించారు.

చిన్నంబావి : మండల పరిదిలోని వెలగొండ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పీఎస్‌సీఎస్ చైర్మెన్ బగ్గరి నరసింహారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. దొడ్డు రకం వడ్లు క్వింటాల్ ఏ గ్రేడ్ రూ.2,320 కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు ఈ కార్యక్ర మంలో ఏపీఎం. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. చంద్రశేఖర్ యాదవ్. బీచుపల్లి యాదవ్ పాల్గొన్నారు.

మద్దతు ధర ఇవ్వాలి

అమరచింత, నవంబరు 25 : చెరకు టన్నుకు రూ.4వేలు మద్దతు ధర ఇవ్వాలని తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్ గోపి డిమాండ్ చేశారు. కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ చీఫ్ జనరల్ మేనేజర్ మురళీకృష్ణ, ఫ్యాక్టరీ ఏజీఎం పాండురంగారావును సోమవారం జీఎస్ గోపీ, సీపీఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జబ్బార్ కలిసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా చెరకు రైతుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

పెబ్బేరు, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిఘటిద్దామని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో రైతు సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో రైతు కార్మికులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాలను విడుదల చేసి పంపిణీ చేశారు.

కార్యక్రమంలో వెంకటయ్య, వెంకటస్వామి, కుర్మయ్య, మహేష్, ఆంజనేయులు, నక్క స్వామి గౌడ్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

రక్షణ కల్పించడంలో పాలకులు విఫలం



మాట్లాడుతున్న లక్ష్మి

వనపర్తి టౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను అరికట్టి రక్షణ కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి లక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 9వ వార్డు లక్ష్మీనరసింహ కాలనీలో ఐద్వా సంఘం ఆధ్వర్యంలో హింస వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సమాజంలో సగభాగమైన మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులకు ప్రధాన కారణమైన మద్యం, డ్రగ్స్, మత్తుపానియాలు, పబ్బులను నియంత్రించడంలో పాలకులు చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. రేణుక, కవిత, కమల, రమీజా, ప్రమీల పాల్గొన్నారు.